# ప్రపంచ రాజ్యాంగము మరియు సంసద్ సంఘం (డబ్ల్యూసిపిఎ)

## విశ్వ నైతికత మరియు ప్రపంచ పౌర సత్వం ప్రపంచ పౌరసత్వాలకు పదిసూత్రాలు

**1. సంభాషణ** - ప్రపంచ పౌరుడు పరస్పర అవగాహనతో అర్ధంచేసుకోవడానికి ఒక సంభాషణ మొదలుపెట్టే సామర్ధ్యం ,నైపుణ్యం కలిగి ఉంటారు . ముందుగా ఎదుటి వాళ్ళు చెప్పేవి శ్రద్ధగా సహనంతో వినగలిగే గుణం కలిగి ఉంటారు . అవతలివారి ఆలోచనా విధానాన్ని బాగా అర్ధం చేసుకొనే మనస్తత్వం కలిగి ఉంటారు. ఇలా ఒకరినొకరు బాగా అర్ధం చేసుకోవడానికి తగిన వాతావరణాన్ని అభివృద్ధి చేసుకుంటూ పోతారు.నిజాయితీ లేని వారిని ,హింస ,అన్యాయాన్ని ప్రోత్సహించేవారిని గుర్తించ్గగ్లలరు..

**2. అహింస** - ప్రపంచ పౌరుడు అహింసా పద్ధతులలో సంఘర్షణలని పరిష్కరించడానికి మొగ్గు చూపాలి . విశ్వపిత మహాత్మా గాంధీ చెప్పినట్లు విభేదాలు ,సంఘర్షణలు పరిష్కరించుకోవడానికి డజనుపైన మార్గాలు ఉంటాయి. వాటిలో ముఖ్యమైనది సృజనాత్మకంగా ,తెలివిగా ఆలోచించి విభేదాలలో ఉన్నవారందరితో మర్యాదపూర్వకంగా , స్నేహ పూర్వక వాతావరణంలో మాట్లాడుకుంటే చాలు విబేధాలు ,సంఘర్షణలు అవే పరిష్కరించబడి ,సమసిపోతాయి . అలాగే ప్రపంచ పౌరులు సృజనాత్మక అహింసా పరిష్కార మార్గాలను ప్రచారం చేస్తూ ఉండాలి అదే విధంగా హింస, దోపిడీ పీడనలను , నిశితంగా పరిశీలించి విశ్లేషిస్తూ వాటికి పరిష్కారాలు అన్వేషిస్తూ ఉంటారు .

**3. మానవ హక్కులు** - ప్రపంచ పౌరులు విశ్వవ్యాప్తంగా మానవ హక్కులను, మానవ గౌరవ మర్యాదలను నొక్కివక్కాణిస్తూ పునరుద్ధటిస్తూ వుంటారు . మానవ జీవితంలో గౌరవమర్యాదలు ఒక ముఖ్య భాగం . మానవులందరూ జన్మతః స్వేచ్ఛ ,సృజనాత్మకత ,కరుణ, న్యాయం లపై స్వీయ అవగాహన కలిగి వుంటారు . . ఇలాంటి గౌరవ మర్యాదలకు భంగం కలిగితే ఎవరూ ఒప్పుకోలేరు . భూ రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కులను కాపాడటం ప్రపంచ పౌరుల బాధ్యత గా భావిస్తారు . వీటిలో 12,13 అధికరణాల (ఆర్టికల్స్ ) లో పొందుపరిచిన వాతావరణం మరియు శాంతి హక్కుల పరిరక్షణ మరీ ముఖ్యం వీరికి .

**4. ప్రజాస్వామ్య చట్టాలు** - ప్రజాస్వామిక చట్టాలు ,న్యాయ సూత్రాల కనుగుణంగా మానవ హక్కులను ,పౌర స్వేచ్ఛకు భంగం కలగకుండా చూస్తూ,వాటిని సమర్ధిస్తూ నొక్కి వక్కాణిస్తూ ,పునరుద్ఘాటిస్తూ ఉండటమే ప్రపంచ పౌరుల లక్ష్యం . వీరు ఎల్లప్పుడూ ఆర్ధిక ,రాజకీయ సమానత్వము ,స్వేచ్ఛ లను సమర్ధిస్తూ ,కాపాడుతూ ,ఈ భూగోళంపైన చట్టం ముందు అందరూ సమానమేననే చైతన్యం కలిగిస్తూ వుంటారు .

**5. కరుణ మరియు దయాగుణం** - ఇబ్బందులను అధిగమించేటప్పుడు ప్రపం పౌరులుఎల్లప్పుడూ అవగాహన ,స్పృహ కలిగి వుంటారు సమస్యల పరిష్కారమప్పుడు వాటికి తగిన కారణాలను వెతికి పట్టుకొని ,సామరస్య ధోరణితో వారితో సంభాషణ జరిపేటప్పుడు ఆయా పరిస్థితులను బట్టి దయ ,కరుణలతో కూడా వ్యవహరించి ,సమస్యని శాంతియుతంగా పరిష్కరిస్తారు . ప్రపంచ పౌరులు ఎప్పుడూ చాలా సున్నితమనస్కులై సమాజంలోని మనుషుల ,జంతువుల బాధలను అర్థంచేసుకుంటారు .దయ కరుణ ఆభరణాలుగా ధరించి వారు తోటి మానవులతో మెలుగుతారు . బుద్ధిజం లో దీనినే కరుణార్ద్ర హృదయము అని అంటారు. క్రైస్తవంలో దీనినే త్యాగమయమైన ప్రేమ (అఘాపే ) అంటారు . ఇస్లాం లో శాంతి తో వర్ధిల్లు (సలాం )అని అంటారు.

**6 భిన్నత్వం లో ఏకత్వం** -ఈ ప్రపంచం భిన్నత్వంలో ఏకత్వం పరిఢవిల్లే ఒక అద్భుతమైన ప్రదేశం అని ప్రపంచ పౌరులు అవగాహనకలిగి ప్రవర్తిస్తూ వుంటారు .. దీనిని వారు గౌరవంతో స్వాగతిస్తూ ప్రోత్సహిస్తూనే వుంటారు. వేరు వేరు మతాలు ,తెగలు, ప్రాంతాలు ,నాగరికతలు మన జీవనంలో పెనవేసుకొని ఉన్నా మానవాళి అంతా ఒక్కటేనని ,మనమందరం ఆ దైవము బిడ్డలమేనని ప్రపంచ పౌరుల ప్రగాఢ విశ్వాసం . ఈ భూగోళమంతా భిన్నత్వంలో ఏకత్వంతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ ఉంటాము

**7.సమ న్యాయం** -చట్టం ముందు అందరూ సమానమని ప్రపంచ పౌరులు విశ్వశిస్తారు . ఒకవేళ పొరపాటున ఎవరికైనా అన్యాయం జరిగినట్లు తెలిస్తే ఆ చట్టాలలో లొసుగులను సరిచేసి సమన్యాయం అందే వరకు ప్రపంచపౌరులు శ్రమిస్తారు . ఎక్కడైతే ప్రజలు బాధింపబడతారో ,అట్టడుగున వుంటారో, వివక్షతకు గురవుతారో వారి తరపున ప్రప0చ పౌరులు వకాల్తా పుచ్చుకుంటారు . అన్యాయాన్ని ,యుద్ధ తత్వాన్ని మొగ్గలోనే పూర్తిగా నిర్వీర్యం చేసేస్తారు.

**8. సుస్థిర జీవనం** -భూగోళంపైన జనులు పర్యావరణహితమైన సుస్థిర జీవనాన్ని గడపటానికి అనువైన స్నేహపూర్వక మైన ఆర్థిక ,ఉత్పత్తి ,వినియోగ పద్ధతులను అవలంభించేలా చెయ్యడానికి కంకణ బద్ధులై ఉంటారుప్రపంచ పౌరులు . అలాగే వీరు భూగోళం ఒక మంచి మానవ జీవనానికి తగిన గ్రహంగా తీర్చిదిద్దడానికి ,భావితరాలు సౌకర్యవంతంగా జీవించడానికి ఈ భూగ్రహాన్ని రక్షిస్తూ ,జీవవైవిధ్యాన్ని పంచుతూ ,పచ్చదనాన్ని పెంచుతూ, మంచి వాతావరణంలో ఉంచడానికి సదా అంకితభావంతో పనిచేస్తూ వుంటారు.

**9 విశ్వ విద్యా వ్యవస్థ** - విశ్వమంతా ఇప్పుడు చెప్పుకున్న పది సూత్రాలను పొందుపరిచిన విశ్వవిద్యా విధానాన్ని అవలంభించేలా ప్రప0చ పౌరులుప్రోత్సహిస్తుంటారు . విశ్వంలో ఎక్కడున్నవారైనా విశ్వరూప బాధ్యతతో సామాజిక స్పృహ తో మెలగాలని ఆ పంథాలోనే అభివృద్ధిచెందాలని ,విద్యా వ్యవస్థ కూడా దీనికి అనుగుణంగా మార్పుచెందేలా ప్రపంచ పౌరులు ప్రోత్సహిస్తూ వుంటారు . ప్రపంచ పౌరులుగా మేముప్రస్తుత భూగోళం ,దాని భవిష్యత్తు పరిరక్షణ గురించికూడా సొంత బాధ్యత తీసుకొంటాము. ఈ బాధ్యత భూ రాజ్యాంగం ఆమోదింపబడితేనే పూర్తికావింపబడుతుందని గుర్తెరిగి మసలుకొంటాము

**10. భూ రాజ్యాంగము (ధరిత్రీ రాజ్యాంగము** ) - ఈ ధరిత్రీ రాజ్యాంగము ప్రజాస్వామిక పద్ధతులలో సమన్యాయం అందించే చట్టం ఉన్నప్పుడే జనులకు ధరిత్రీ సమాఖ్య ద్వారా ప్రయోజనం చేకూరుతుంది .అలా జరగకపోతే ఈ పది సూత్రాల నియమావళి నిష్ప్రయోజనం అని ప్రపంచ పౌరులకు పూర్తిగా అవగాహన ఉంది . ఆ దిశగా వారు ఎప్పుడూ కృషి చేస్తూనే వుంటారు.

Dr.SSVR